

వృద్ధులను గౌరవించే 4
సామాజిక బాధ్యత లేదా?
- మండల పరిషత్ కార్యాలయంలో నేలపై కూర్చున్న వృద్ధులు

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక
అనుక్షణం ప్రజల పక్షం...

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 308 శుక్రవారం 6 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

- ఆత్మగౌరవంతో జీవించేందుకు
- ఇందిరమ్మ ఇళ్ల పథకం -రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ పథకంతోనే పేదల కల నెరవేరుతుంది
- ప్రత్యేక యాప్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్ ప్రజల కోసం మంచి సూచనలివ్వాలి
- అధికార, విపక్షాలు కలిసి పనిచేయాలి
- అసెంబ్లీకి వచ్చి మంచి, చెడ్డలపై వివరించాలి
- అవసరమైతే ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టాలి
- ప్రజాపాలన విజయోత్సవాల్లో కేసీఆర్ పాల్గొనాలి
- మాజీ సీఎం కేసీఆర్ను తప్పకుండా ఆహ్వానిస్తాం..
- మంత్రి పొన్నం, అధికారులు వెళ్లి ఆహ్వానిస్తారు





# ఇందిరమ్మ ఇళ్లతో పేదవాడికి ఆత్మగౌరవం

హైదరాబాద్ డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): : ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను ఇవాళ సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "రోటీ, కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదమన్నారు. ఇల్లు, వ్యసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తామని పేర్కొన్నారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ.. ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదన్నారు మిగతాది 2లో...

# పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ ప్రయోగం సక్సెస్...

- శాస్త్రవేత్తలను అభినందించిన ఇస్రో ఛైర్మన్
- శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ-సి50 ప్రయోగం
- నిర్దేశిత కక్ష్యలోకి ప్రోబా-3 ఉపగ్రహాలు



శ్రీహరికోట డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి నిర్వహించిన పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈఎస్ఏ)కి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సి59 రాకెట్ అత్యంత కచ్చితత్వంతో, నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం సక్సెస్ అయిన నేపథ్యంలో, ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. సూర్యుడి బాహ్య వాతావరణం కరోనాపై ప్రోబా ఉపగ్రహాలు చేపట్టే ప్రయోగాలకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. ఎన్ఎస్ఐఎల్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని తెలిపారు. పీఎస్ఎల్వీ రాకెట్ సామర్థ్యానికి ఈ ప్రయోగం గీటురాయిలా నిలుస్తుందని ఇస్రో ఓ ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష ఆవిష్కరణల రంగంలో భారత్ కీలక పాత్ర ఈ ప్రయోగం ద్వారా స్పష్టమైందని వివరించింది.

# మధ్యాహ్న భోజనంపై నివేదిక ఇవ్వండి

- పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అంశంలో హైకోర్టు కీలక ఆదేశాలు
- భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై నివేదిక కోరిన హైకోర్టు
- ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందన్న ఏజీ
- నాణ్యమైన భోజనం కోసం నిధులను 40 శాతం పెంచినట్లు చెప్పిన ఏజీ



# అధికారులకే సమాచారం లేకపోవడం ఏంటి?

- మండల పరిధిలోని వెంచర్లపై స్పష్టత లేకపోవడం దారుణం
- మండలంలో జోరుగా వెలువడుతున్న వెంచర్లు
- రోడ్డు ఆనుకుని ఉన్న ప్లాట్లకు అధిక ధరలు
- లోపలి భాగంలో ఉన్న ప్లాట్లకు మరో ధరతో అమ్ముతున్నారు
- అసలు ఎన్ని వెంచర్లు వెలువడ్డాయి?
- ఎన్ని వెంచర్లకు అనుమతులు ఉన్నాయో తెలియని పరిస్థితి
- మండల పరిషత్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తే తెలుస్తుంది
- సమాచారం తెలియకపోవడానికి సమన్వయ లోపమే కారణం
- గ్రామాల్లో కార్యదర్శుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది
- ఇక స్పష్టత ఇవ్వాలంటే మరో అధికారి రావాల్సిందే

2లో.



# మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం

- డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్
- సీఎంగా ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్
- ముంబైలోని ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని, ఏపీ సీఎం, కేంద్రమంత్రులు



ముంబై, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%ఎయిజూ%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. మిగతాది 2లో...



# వర్ధన్నపేటలో అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారా..?

3లో.

- ఇల్లంద గ్రామంలో రహదారికి ఇరువైపులా వ్యర్థ పదార్థాలేంటి..?

# యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ

- తప్పులు చేస్తే ఉపేక్షించం
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం



హైదరాబాద్,డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. మిగతాది 2లో...

# ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు



- రేవంత్ సర్కార్పై కేటీఆర్ ధ్వజం
- మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్
- హరీష్తో పాటు కౌశిక్ను
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- హరీశ్రావును గచ్చిబౌలి పీఎస్కు తరలింపు
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్రావు
- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?
- మా నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం..
- తక్షణం విడుదల చేయాలి

హైదరాబాద్,డిసెంబర్ 5 (ఆర్ఎన్ఎ): మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. మిగతాది 2లో...

# అధికారులకే సమాచారం లేకపోవడం ఏంటి?

## - మండల పరిధిలోని వెంచర్లపై స్పష్టత లేకపోవడం దారుణం



వర్ధన్నపేట, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త):
వర్ధన్నపేట మండల పరిధిలో జోరుగా వెంచర్లు వెలువడుతున్నాయి. వేస్తున్న వెంచర్లపై వర్ధన్నపేట మండల పరిషత్ ఎంపీఓ అధికారికి పూర్తి సమాచారం లేకపోవడం దారుణమని పలువురు భావిస్తున్నారు. వెంచర్ల అనుమతులపై ఎంపిఓ అధికారిని వివరణ కోరగా కార్యదర్శిని అడిగి తెలుసుకుని చెబుతాననడం వారు గ్రామాల్లో పర్యటించడం లేదనడానికి ఇదొక నిదర్శనంగా మారింది. కట్రియాల గ్రామ శివారులోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు కూతవేటు దూరంలో 3 వెంచర్లు తయారయ్యాయి. అందులో ఒక దానికి కార్యదర్శి నాగిరెడ్డి పర్మిషన్ ఇచ్చినట్లుగా ఆయన చెప్పారు. మరొక 2 వెంచర్ వేశారన్న సంగతి ఆయనకు తెలియదని బదులిచ్చారు. వారితో పాటు ఎంపీఓ అధికారి ఒక వెంచర్ కు మాత్రమే పర్మిషన్ ఇచ్చినట్లు గుర్తుంది, మరో 2 వెంచర్లు వేస్తున్నట్లు వారి దృష్టికి రాలేదని, కార్యదర్శిని అడిగి తెలుసుకోమని చెబుతున్నారు. దాదాపుగా వెంచర్ నిర్మాణం పూర్తి చేసుకుని, రోడ్డు ఆనుకుని ఉన్న ప్లాట్లను అధిక ధరలకు అమ్మకాలు చేస్తూ, లోపలి భాగంలో ఉన్న ప్లాట్లను కాస్త తక్కువ ధరలకు విక్రయిస్తూ, వెంచర్ దారులు ప్లాట్లు అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి విషయమై పంచాయతీ రాజ్ శాఖకు చెందిన అధికారులకు సమాచారం లేకుండా తనదైన శైలిలో వెంచర్ నిర్వాహకులు ఎలా? నిర్మాణం పూర్తి చేస్తారు. దర్జాగా ధరలను రూపొందించి ఎలా? సొమ్ము చేసుకుంటున్నారన్న సందర్భం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో వెంచర్లు వేస్తున్నారన్న విషయమై మండల పరిషత్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తే తప్ప ఇలాంటి పరిస్థితులు తెలిసే ప్రసక్తి లేకపోయిందని అనిపిస్తుంది. ఇప్పటివరకు వేసిన వెంచర్లలో ఎన్ని వెంచర్లకు అనుమతులు ఉన్నాయో? ఎన్ని వెంచర్లకు అనుమతులు లేకుండా వేస్తున్నారు? తెలియని పరిస్థితి వర్ధన్నపేట మండల పరిధిలో దాపురించింది. ఇలా మండల పరిషత్ ఉన్నతాధికారులకు సమాచారం లేకపోవడానికి కార్యదర్శికి ఉన్నతాధికారులకు మధ్య సమన్వయం లేకపోవడమే ఓ కారణమని తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న అనుమతి లేని నిర్మాణాలు, నిర్మాణాలు లేకుండానే ఇస్తున్న పర్మిషన్లు వంటి సమస్యలు కేవలం కార్యదర్శుల ఇష్టారాజ్యం కొనసాగుతున్నందువల్లే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని గ్రామీణ ప్రాంతాల ప్రజల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చర్యలు తీసుకోవాలంటే మరో కొత్త అధికారి స్థానికంగా బాధ్యతలు చేపడితే తప్ప సాధ్యం కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితులపై ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఏ అధికారి నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయో? గమనించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### ఈ తతంగంలో ఎవరి వాటా ఎంత?

గత మూడు నుంచి నాలుగు సంవత్సరాలుగా మండల పరిషత్ అధికారులు, మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తున్నారు. అలాంటప్పుడు వారికి సమాచారం లేకుండా గ్రామంలో చొరబడి, అనుమతులు లేకుండా వెంచర్లు వేసేంత ఆసక్తి ఎలా ఉంటుందన్న విషయంపై చర్చ జరుగుతుంది. ఒకవేళ ఏ అధికారికి సమాచారం లేకుండా వెంచర్ నిర్మాణాలు చేసినప్పుడు వాటిని తొలగించే ప్రయత్నం అధికారులు కావచ్చు లేక కార్యదర్శులు కావచ్చు ఎవరైనా ఎందుకు ప్రయత్నించలేదు అన్న విషయమై పలు అనుమానాలకు దారితీస్తోంది. అధికారులకు తెలియక పోయినప్పటికీ పత్రికల ద్వారా సమాచారం వెలువడినప్పుడు తక్షణ చర్యలు చేపట్టకపోవడానికి కారణమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేవలం వారికి అనుగుణంగా ముడుపులు ముట్టడం వల్లే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులతో పని లేకుండా తనదైన శైలిలో వ్యవహరిస్తూ వెంచర్ల నిర్మాణం చేస్తూ, ప్లాట్లు అమ్మకానికి పెట్టిన వారిపై దృష్టి పెట్టి, ఈ తతంగంలో ఎవరికి ఎంత వాటా ధనం ముట్టిందన్న విషయమై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు

**(మొదటి పేజీ తరువాయి)**

బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోదైంది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా ప్రతిఘటించారు. బంజారాహిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హ?రీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు %-% కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# మధ్యాహ్న భోజనంపై నివేదిక ఇవ్వండి

హైదరాబాద్ డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): :
పాఠశాల్లలో విద్యార్థులకు తప్పనిసరిగా ప్ర భుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాల ని హైకోర్టు ఆదేశించింది. భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ జరిపింది. భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందని ఎఏజి హైకోర్టుకు వెల్లడించారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే నిధులను 40 శాతం పెంచినట్లు వెల్లడించారు. పిఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఉండాలని విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కమిటీలు సరిగ్గా పని చేసేలా ఆదేశించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదవాడికి ఆత్మగౌరవం

**(మొదటి పేజీ తరువాయి)**

రూ.10వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇవాళ రూ.5లక్షలకు చేరుకుందన్నారు రేవంత్. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గతంలో కేసీఆర్ రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించామని అంటూ.. తొలి దశలో 4.50లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చాం" అని రేవంత్ అన్నారు.

కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల పేర్లను నమోదు చేయనున్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నారు. నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్ జెండర్లకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల ఎంపిక చేయనున్నారు.ప్రభుత్వానికి విపక్షాలు సూచనలు ఇచ్చే సంప్రదాయం గతంలో ఉండేదని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఆ సంప్రదాయాన్ని ఇప్పుడు దెబ్బతీస్తున్నారన్నారు. పాలక, ప్రతిపక్షాలు శత్రుపక్షాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. పాలక, ప్రతిపక్షాలు కలిస్తేనే ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో ఇరుపక్షాలకు సమాన ప్రాధాన్యం ఉంటుందన్నారు. పెద్దమనిషిగా కేసీఆర్ సూచనలు చేయాలని హితువుపలికారు. "మాకేమీ భేషజాలు లేవు.. పాలక పక్షాన్ని ప్రశ్నించండి. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి. అవసరమైన సూచనలు చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం

**(మొదటి పేజీ తరువాయి)**ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది.మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ–శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్ధతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

# యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ

**(మొదటి పేజీ తరువాయి)**

గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్?గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్?కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్?టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.

# హోమ్ గార్డుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): నేడు హోమ్ గార్డుల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హోమ్ గార్డులకు బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం వారు తెలిపిన వివరాల ప్రకారం గత ప్రభుత్వం వారి సమస్యలను గాలికి వదిలేసి, వారితో వెట్టి చాకిరీ చేపించుకున్నారు. వారి కనీసం అవసరాలనూ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని పట్టించుకోవడం లేదని అభిప్రాయ పడ్డారు. వారికీ పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికీ ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలని, పోలీసులతో సమానంగా వారు మరణించిన అనంతరం ఆ కుటుంబానికి భద్రత కల్పించాలని, వారికీ రిటైర్మెంట్, సెలవుల విషయంలో, చాలిచాలని వేతనాలతో కుటుంబం గడవలేని స్థితిలో హోమ్ గార్డ్ ల కుటుంబాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వారికున్న సమస్యల నుంచి వారిని రక్షించాలని వెంకట రమణ డిమాండ్ చేశారు. రాబోయే బీజేపీ ప్రభుత్వంలో వీరి సమస్యలను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవడం జరుగుతుందన్నారు. వారికి న్యాయం చేయడం అనివార్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోమ్ గార్డ్ ల విషయం లో స్పందించకపోవడం దారుణమని చర్య అన్నారు. వారిని ఈ ప్రభుత్వం ఆదుకోకపోయినా రానున్న బీజేపీ ప్రభుత్వంలో ఖచ్చితంగా మొదటి ప్రాదాన్యత వారిని ఆదుకుంటామని బీజేపీ తరపున వారు హామీ ఇచ్చారు.

## ఎదురెదురుగా

# ఢీకొన్న ద్విచక్ర వాహనాలు

### - హెచ్ పి పెట్రోల్ పంపు సమీపంలో ప్రమాదం

### - ఇరువురికి తీవ్ర గాయాలు, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు



రాయపర్తి, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల సమీపంలో గురువారం ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వాహనదారులు ఇరువురు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించిందని తెలుపుతున్నారు. వాహనదారులు ఇరువురు తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు చెబుతున్నారు. ఈ ప్రమాదానికి గురైన వారిలో రాయపర్తి మండలం మైలారం గ్రామాన్ని చెందిన బిక్షపతి, మరో వ్యక్తి ఐనవోలు మండలం గర్నెపెల్లి గ్రామానికి చెందిన రాజేష్ లుగా స్థానికులు గుర్తిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.

## వర్ధన్నపేటలో అధికారులు

# విధులు నిర్వర్తిస్తున్నారా..?

### ఇల్లంద గ్రామంలో రహదారికి ఇరువైపులా వ్యర్థ పదార్థాలేంటి..?

- డంపింగ్ యార్డుకు చెత్తను ఎందుకు తరలించడం లేదు?
- నిరంతరం వర్ధన్నపేట అధికారులు వస్తూ, పోతుంటారు
- కన్నెత్తి అధికారులు ఎందుకు చూడలేకపోతున్నారు?
- ఆ బాధ్యతలతో వారికి సంబంధం లేదా? లేక నిర్లక్యమా?
- ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చించి,
- నిర్మాణాలు చేశారా? లేక ఊరికే ప్రచారం చేస్తున్నారా?
- నిర్మాణాలు లేకపోవడం వల్లే రోడ్డుకు ఇరువైపులా చెత్తను వేస్తున్నారా?
- లేదంటే నిర్మాణాలున్నా ఉపయోగంలో లేకపోయాయా..?
- అసలు సంగతి ఏంటన్న విషయం ప్రశ్నార్థకమైంది..




**వర్ధన్నపేట, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండల పరిధిలో అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారా? లేదా అన్న విషయం మండల కేంద్రంలో చర్చ సాగుతుంది. గురువారం వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి ఇల్లంద గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా చెత్త, వ్యర్థ పదార్థాలు దర్శనమిస్తున్నాయి. దీంతో రాకపోకల మధ్య వాహనదారులకు దుర్వాసనలు వెలువడుతూ ఇబ్బంది పడుతున్నారు. ఇలా రోడ్డుకు ఇరువైపులా వ్యర్థపదార్థాలు వెలువడుతున్న కారణంగా అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారా లేదా ఒకవేళ విధులు నిర్వర్తిస్తే వ్యర్థ పదార్థాలు రోడ్డుకిరువైపులా ఎలా దర్శనమిస్తాయన్న విషయం చర్చ జరుగుతుంది. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలకు వాహనాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా చెత్తను సేకరించే విధంగా ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులను వెచ్చించి, నిర్మించిన డంపింగ్ యార్డులకు చెత్తను ఎందుకు తరలించడం లేదన్న వాదన వ్యక్తం అవుతుంది. గతంలో గ్రామ పంచాయతీ పరిపాలన ఉండేది. ప్రస్తుతం వారి పదవి కాలం ముగిసిన తర్వాత నుంచి ఇప్పటివరకు గ్రామాల వారిగా ప్రత్యేక అధికారుల పరిపాలన కొనసాగుతుంది. అలాంటప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో రహదారి ఇరువైపులా చెత్తతో పాటు వ్యర్థ పదార్థాలు ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణాలు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారన్న విషయం ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. ప్రత్యేక అధికారుల పరిపాలన వైపరీత్యాల కారణంగానే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయా? లేక గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమా? అన్న విషయమై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరి ఇష్టానికి వారు వ్యర్థపదార్థాలను రోడ్డుకి ఇరువైపులా చేస్తుంటే, వర్ధన్నపేట మండలానికి చెందిన అధికారులు రోజు ఉదయాన్నే వరంగల్ నుంచి బయలుదేరి విధులు నిర్వర్తించి, తిరిగి వరంగల్ వైపు వెళుతుంటారు. అలాంటప్పుడు రోడ్డుకు ఇరువైపులా వెలువడుతున్న దుర్వాసనలు, వేసిన వ్యర్థ పదార్థాలను ఎందుకు కన్నెత్తి చూడడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఒకవేళ చూసినప్పటికీ వ్యర్థ పదార్థాలను తొలగించే బాధ్యతలతో అధికారులకు పనిలేదనే ఉద్దేశమా? లేక వాటిని తొలగించేందుకు సంబంధిత సిబ్బంది ఉన్నారని నిర్లక్ష్యమా? తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల అసలు సంగతి ఏంటన్న విషయం ప్రశ్నార్థకమైంది.



### చెత్త సేకరణ కోసం వెచ్చించిన కోట్ల రూపాయలు వృధానేనా?

ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తడి, పొడి చెత్తను సేకరించేందుకు సంబంధిత అధికారులను ప్రత్యేకించి నియమించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం నిబంధనలను పాటిస్తున్నారా లేదా అన్న విషయమై పర్యవేక్షించాల్సిన అధికారుల జాడే కనిపించడం లేదు. రహదారికి ఇరువైపులా చెత్త దర్శనమిస్తోంది. ఇలా అయితే చెత్త సేకరించి ఎందుకు కోట్ల రూపాయలు నిధులు వెచ్చించడం వృధాప్రాయాసేనా? అన్న విషయం వెలుగు చూస్తోంది. ప్రభుత్వాలు ఏదైనా కొత్త కార్యచరణ రూపొందిస్తే, ఆ సమయంలో మాత్రమే హడావిడి ఆర్భాటాలు చేస్తూ, ఉన్నతాధికారులను, ప్రభుత్వ ప్రజాప్రతినిధులను దారి మళ్లించే విధంగా స్థానిక అధికారులు వ్యవహరిస్తూ ఉంటారు. ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్న ఆరోపణలు వచ్చేంతవరకు అధికారుల్లో కదలిక కనిపించడం ఉండదు. పచ్చదనం పరిశుభ్రత పేరుతో చెత్తను సేకరించాలని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ప్రభుత్వాలు కార్యచరణ అమలులోకి తీసుకువస్తే, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ కార్యచరణ నీరుగారే పరిస్థితి కనిపిస్తోంది. ప్రజా ప్రయోజనాల కోసం వెచ్చించాల్సిన ప్రజాధనాన్ని ఇలా ఖర్చులు పెట్టి నిర్మాణాలు చేపడితే, ఉపయోగంలో ఉన్నాయా? లేవా? అన్న విషయమై పర్యవేక్షించిన అధికారుల్లో కదలిక లేకపోవడం గమనార్హం.

### కేవలం కార్యాలయాలకే విధులు పరిమితమా?

వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు కేవలం ఆ కార్యాలయానికి మాత్రమే విధులు పరిమితమయ్యాయన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు నిదర్శనంగా వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్త, వ్యర్థ పదార్థాలు దర్శనమిస్తున్నాయని చెప్పవచ్చు. హరితహారం కార్యక్రమంలో భాగంగా కోట్ల రూపాయలు వెచ్చించి, రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటించారు. ఆ చెట్లను పరిరక్షించేందుకు ఉద్యోగులను ఏర్పాటు చేసిన సంగతి ప్రజలకు తెలిసిందే. ఆ చెట్లకు పరిరక్షణ లేకపోవడంతో పెట్టిన మొక్కలు ఎక్కడ కనిపించడం లేదన్న వాదన విమర్శగానే తయారైంది. ఇలా అనేక విమర్శలు, ఆరోపణలు వ్యక్తమౌతుంటే, సంబంధిత అధికారులు మాత్రం కార్యాలయానికి హాజరై, రిజిస్టర్ ఒక సంతకం పెట్టి, తిరిగి సమయానికే ఇంటిదారి పడుతున్నారు. అంతేతప్ప గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి వారు నిర్వర్తించాల్సిన విధులకు న్యాయం చేయాలన్న కనీస బాధ్యత మర్చిపోయారు అన్న వాదన వినిపిస్తోంది.



### ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలి

గ్రామీణ ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏర్పడుతున్న సమస్యలు, ప్రజల ఇబ్బందులపై వరంగల్ జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలి. బాధితుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న అధికారులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# వృద్ధులను గౌరవించే సామాజిక బాధ్యత లేదా?

- మండల పరిషత్ కార్యాలయంలో నేలపై కూర్చున్న వృద్ధురాలు
- ఆమె వివరాలు అడిగి తెలుసుకుంటున్న కంప్యూటర్ ఆపరేటర్
- కార్యాలయ సిబ్బందితో పాటు ప్రక్కనే ఉన్న ఎంపీడీఓ, ఎంపీఓ అధికారులు
- బాధిత వృద్ధురాలు దమ్మన్నపేట గ్రామానికి చెందిన వారుగా గుర్తింపు
- మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల పనితీరు ఇలా వుంది..!





వర్ధన్నపేట, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): సాధారణంగా సమాజంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులను గౌరవించుకోవడం ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకుంటారు. ప్రతివారం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమస్యలపై ఫిర్యాదులు చేయడానికి వచ్చే వికలాంగులు, వితంతువులు, వృద్ధులను గౌరవించి కూర్చోబెట్టి, వారి సమస్యలపై ఆరా తీస్తూ కలెక్టర్ ఉన్నతంగా వ్యవహరిస్తారు. ఒక జిల్లా స్థాయిలో బాధ్యతగా వ్యవహరిస్తున్న అధికారి వారి పట్ల గౌరవంగా వ్యవహరించినప్పుడు మండల స్థాయిలో అధికారులకు మాత్రం ఆ సామాజిక బాధ్యత ఎందుకు లేకపోయిందన్న వాదన వర్ధన్నపేటలో చర్చనీయాంశంగా మారింది. ఆ వృద్ధురాలు వర్ధన్నపేట మండలానికి చెందిన దమ్మన్నపేట వారుగా అధికారులే గుర్తిస్తున్నారు. ఆమె అవసరాల రీత్యా మండల పరిషత్ కార్యాలయాన్ని చేరుకుంటే ఆమెను నేలపై కూర్చోబెట్టి ఆమెకు సంబంధిత వివరాలను సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్ అడిగి తెలుసుకుని, మీ పని అయిపోయిందని ఆమెను వెళ్ళగొట్టారు. ఆ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో పాటు ఎంపీడీఓ, ఎంపీఓ అధికారులు సైతం ప్రక్కనే ఉండి ఈ తతంగమంతా గమనిస్తూనే ఉన్నారు. కనీసం ఆమెను కుర్చీలో కూర్చోబెట్టడానికి నిరాకరించిన తీరు వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో చోటుచేసుకుంది. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించుకోవాల్సిన గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రాయాస పడుతూ కార్యాలయానికి రావలసిన పరిస్థితి అధికారుల తలపెట్టారు. అయినప్పటికీ వారి అవసరాల రీత్యా గ్రామీణ ప్రాంతాల ప్రజలు కార్యాలయానికి వస్తే అధికారులు వారి పట్ల వ్యవహరిస్తున్న పనితీరు ఇలా ఉంది.

## తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షునిగా చేడుపాక సందీప్

**- నియామక పత్రాన్ని అందజేసిన నియోజకవర్గ ఇన్చార్జి.**



రాయపర్తి/డిసెంబర్0 5(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రం లోని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకమై బిసి రాజ్యాధికారం వైపు అడుగులు వేసి విధంగా తీన్మార్ మల్లన్న టీం పని చేస్తుందని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గాడి పెల్లి యాకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో మండలంలోని శివరాంపురం గ్రామానికి చెందిన చెడుపాక సందీప్ ను తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెడుపాక సందీప్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఒక తాటిపైకి తీసుకువచ్చి బీసీ రాజ్యాధికార దిశకు పనిచేస్తానని నా నియామకాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు, రాష్ట్ర అధ్యక్షులు రజని కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘు భావన ,జనగాం జిల్లా కన్వీనర్ కు, కోకన్వీనర్ కు, నాయకులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందం

**- కలెక్టరెట్ లో అధికారులతో సమీక్ష సమావేశం**



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం పిడిఎన్ఏటీం జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శించిన అనంతరం కేంద్ర బృందంతో పాటు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్మెంట్ (విపత్తు అనంతరం అవసరాల అంచనా) పై 30 మంది సభ్యులతో కూడిన సిబిఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రదీప్ కేంద్ర బృందం గురువారం జిల్లాను సందర్శించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, కేంద్ర బృందం సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ బృందం 6 టీంలతో జిడబ్ల్యూఎంసి వరంగల్, రాయపర్తి, పర్వతగిరి, నర్సంపేట, నెక్కొండ, చెన్నారావుపేట, సంగెం, గీసుకొండ, వర్ధన్నపేట, ఖానాపూర్, నల్లబెల్లి మండలాలలో పర్యటించి, విపత్తు జరిగిన తీరు, అందుకు గల కారణాలు, జరిగిన నష్టాన్ని పరిశీలించుటకై హౌసింగ్, ఇరిగేషన్, ఆర్అండ్బి, డిడబ్ల్యుఓ, టీజిఇడబ్ల్యుఐడిసి, వెటర్నరీ, అగ్రికల్చర్, ఫిషరీస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా అట్టి ప్రాంతాలను పరిశీలించి, నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు కేంద్ర బృందం సూచించారు. జిల్లా యొక్క నైసర్గిక స్వరూపాన్ని బట్టి నిర్మించిన పతి పనికి మెయింటినెన్స్ చాలా అవసరమని కేంద్ర బృందం సూచించారు. ఈ కార్యక్రమంలో జిడబల్ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ఛిద్రమౌతున్న పాలకుర్తి బతుకు చిత్రం

**-బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరించిన బిజెపి నాయకులు.**



రాయపర్తి/డిసెంబర్0 5(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభాపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానని మోసం చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయతీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించిన వారి పై కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని అన్నారు. ఛార్జ్ షీట్ -1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,సీనియర్ నాయకులు అబ్బోజు బ్రహ్మం, శక్తి కేంద్ర ఇంచార్జ్ నిమ్మల అనిల్, మునావత్ బద్రు, బూత్ అధ్యక్షులు మందపూరి రాజశేఖర్, గోరంట్ల ప్రభాకర్, సోడియ సురేష్, జక్కుల సందీప్, రసాల రాకేష్,నేతావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందికట్ల అనిల్ ఎన్నిక

**- కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు**



పర్వతగిరి, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని గురువారం నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఆన్లైన్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఇందిరమ్మ రాజ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు ప్రత్యేక్షంగ, పరోక్షంగ సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనేదే తెలంగాణ ప్రభుత్వ ఉద్దేశ్యం

**- వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం**



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ, మండల, జిల్లా స్థాయి సీఎం కప్ 2024 పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశాల మేరకు గురువారం వ్యాయామ ఉపాధ్యాయులు, పీడిలతో సమీక్ష సమావేశం జరిగింది. గ్రామస్థాయి పోటీలను ఈనెల 7, 8వ, తేదీలలో నిర్వహించాలని, మండల స్థాయి సీఎం కప్ పోటీలను 10 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు 16 నుంచి 21 వరకు నిర్వహించనున్నట్లు డివైఎస్ఓ సత్యవాణి వివరించారు. పోటీల నిర్వహణలో అవలంబించవలసిన నియమ నిబంధనలను, పాటించవలసిన విధివిధానాలను డివైస్ఓ సత్యవాణి వివరించారు. వరంగల్ జిల్లాలో వివిధ స్థాయిలో సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించడానికి తమ వంతు సహకారం అందించగలరని కోరారు. నియమ నిబంధనలకు, ఎంట్రీ ఫారంల యొక్క నమూనాను, నిర్వహించవలసిన క్రీడ అంశముల గురించిన వివరములను ఇవ్వడం జరిగింది. విజయ కుమార్ ఎస్ ఓ 1 మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి ఇంత చక్కటి క్రీడా పోటీలలో విద్యశాఖ తరపున మన అందరి సహాయ సహకారాలను అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లాకి ఎక్కువ పతకాలు లభించేలా కృషి చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులకు, పీడిలకు తెలియజేశారు. ఇదే సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచిన సీఎం కప్ ఆప్ గురించి శిక్షణను రాజ్ కుమార్ ఈడీఎం, వరంగల్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఈఓ తరఫున విజయకుమార్ ఎస్ఓ, పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకన్న, సెక్రటరీ రఘువీర్ , ఎస్జిఎఫ్ఐ సెక్రెటరీ సారంగపాణి, పిఈటి వైస్ ప్రెసిడెంట్ పెద్దిరాజు, ఎస్జిఎఫ్ఐ మాజీ సెక్రటరీలు పాక శ్రీనివాస్, బొబ్బిలి వెంకన్నతో పాటు వరంగల్ జిల్లాకు సంబంధించిన ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, పిడిలు, డివైస్ఓ కోచ్ లు అనిల్ కుమార్ కోకో, సుమన్ క్రికెట్ కోచ్ లింగమూర్తి, జూడో కోచ్ కుమార్, జూడో కోచ్ రవికుమార్, కబడ్డీ ఇన్చార్జ్ మహేష్, రెజ్లింగ్ ఇంచార్జ్ డివైఎస్ఓ, సిబ్బంది మౌనిక, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేదే లేదు..!

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమారస్వామి**



వర్ధన్నపేట, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ పోరాటాలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం పూర్తిగా అప్రజాస్వామికమని గురువారం బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయలేకనే కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ద్వారా తనకు ప్రాణహాని ఉందని, తన ఫోన్ ట్యాప్ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపైనే తిరిగి అక్రమ కేసులు బనాయించడం దురదృష్టకరమన్నారు. కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రిహరీష్ రావును సైతం అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాలను ఎదుర్కుకునే ధైర్యం లేకనే సీఎం రేవంత్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అక్రమ కేసులు, నిర్బంధాలకు బీఆర్ఎస్ శ్రేణులు బెదిరిపోరన్న సంగతి కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. మొక్కవోని సంకల్పంతో ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. వారి వెంట పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా దుగ్గదేవర రవీంద్ర



తల్లాడ/డిసెంబర్ 05(జర్నలిస్ట్ వార్త):
మల్లవరం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గిదేవర రవీంద్ర ఎంకయ్యారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ తన విజయానికి కారణమైన తల్లాడ మండల యువతి, యువకులు ఎంతో సపోర్ట్ చేసిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయి కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ కి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి కి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రతి ఒక్కరికి పేరు, పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## చేనేత హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు





తల్లాడ /డిసెంబర్ 05(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర చేనేత హస్తకళల అభివృద్ధి కమిటీ చైర్మన్ నాయుడు సత్యనారాయణను కాంగ్రెస్ నాయకులు గురువారం సన్మానించారు. సత్తుపల్లి పర్యటన ముగించుకొని తల్లాడకు వచ్చిన ఆయనను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిశేట్టి నాగన్న, కేతేపల్లి భాస్కర్ రావు, దగ్గుల రఘుపతి రెడ్డి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం నూతన వధువు పసుమర్తి సుమలతకు ఆయన అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో గూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, వ్యాపారవేత్తలు జవ్వాజి నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరు నవీన్, జవాజి చిన్న నగేష్, తదితరులు ఉన్నారు.

# తల్లాడ మండలంలో అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ

**-ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించని మండల విద్యాశాఖాధికారులు**
**-విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడంలో విఫలం**



తల్లాడ/డిసెంబర్ 05(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయింది. తల్లాడ పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల తో పాటు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటన్నిటిని పర్యవేక్షించాల్సిన మండల స్థాయి విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో విద్య వ్యవస్థ అప్రతిష్ట పాలు అవుతోంది. ప్రభుత్వ పాఠశాలలను కనీసం తనిఖీ చేయకుండా తల్లాడ పట్టణంలోనే ఉంటూ కాలం గడుపుతున్నారు. జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు మండలానికి వస్తేనే తల్లాడ మండల విద్యాధికారులు పరిశీలనకు వస్తారు తప్పా.. మిగతా రోజుల్లో కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు సరిగా వండి పెట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు కూడా సమయానికి హాజరు కాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటన్నిటిని పర్యవేక్షించాల్సిన మండల స్థాయి అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని తల్లిదండ్రులు అంటున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సౌకర్యాలు గుడ్డు, ఆకుకూరలు, తదితరవి సరిగా అందటం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు తెలుపుతూన్నారు. అసలే పరీక్షలు కాలం దగ్గర పడుతున్న కూడా అధికారులు పరిశీలించకుండా ఉండటంపై పలు సందేహాలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ యాజమాన్యాల దగ్గర ముడుపులు తీసుకుని ఆ విద్యార్థులకు ఎక్కువ మార్కులు వచ్చే విధంగా కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం లక్షలాది రూపాయల వేతనాలు తీసుకుంటూ ప్రైవేటు విద్యాసంస్థలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి . గతంలో విద్యాశాఖపై అనేక కథనాలు వచ్చిన సంఘటనలు ప్రజలందరికీ తెలిసిందే. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల విద్యాశాఖపై దృష్టి సారించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని తల్లాడ మండల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాధితునికి ఆర్థిక సహాయం




తల్లాడ/డిసెంబర్05(జర్నలిస్ట్ వార్త): తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం గూడెం గ్రామానికి చెందిన కోవెల కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుచుండగా దానిని తెలుసుకొని హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం లయన్స్ క్లబ్ సభ్యులు దొబ్బల శ్రీనివాసరావు ముందుగా స్పందించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మిగిలిన సభ్యులు ఐదువేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ,దగ్గుల నారాయణరెడ్డి, బెల్లంకొండ ఆంజనేయులు, ట్రెజరర్ శీలం వెంకట్ రెడ్డి, సెక్రెటరీ కటిక వెంకటేశ్వరరావు, దగ్గుల ప్రభాకర్ రెడ్డి, చాపల నరసింహారావు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప బిక్షలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్



బోథ్/ డిసెంబర్ 05 (జర్నలిస్ట్ వార్త): సోనాల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చిలుకూరి నరేందర్ కుమారుడి జన్మదిన సందర్భంగా సోనాలలో అయ్యప్పస్వాములు భిక్ష కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బిక్షకి వచ్చిన ఎమ్మెల్యే కి అయ్యప్ప స్వాములు శాలువతో సన్మానించారు. వీరి వెంట బోథ్ సోనాల మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆడే గజేందర్ ని మర్యాదపూర్వకంగ. కలిసిన వడ్డూర్ గ్రామస్తులు



బోథ్ /డిసెంబర్ 05 (జర్నలిస్ట్ వార్త): నేరేడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో వడూర్ గ్రామానికి చెందిన ఎస్సీ సంఘ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించారు. అనంతరం వారు గ్రామ సమస్యలు వారికి తెలిపారు. సంఘానికి సంఘ భవనం లేదని తెలుపగా వెంటనే స్పందించిన వచ్చే తననిధుల నుంచి సంఘ భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సంఘ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి ప్రకటనపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం



బోథ్/ డిసెంబర్05 (జర్నలిస్ట్ వార్త): వెనుకబడిన అభివృద్ధికి దూరంగా ఉన్న ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ఏజెన్సీ గ్రామాల్లో రహదారులు, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలిక వసతులు కల్పనకు ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి కార్యాలయం కోరినట్టు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తెలిపారు. ఐటీడీఏల బలోపేతంలో భాగంగా గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు ఆదివాసి గిరిజన ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించే విధంగా, సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో వారికి చేరే విధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఉంటుందని, సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడే విధంగా, జీవన ప్రమాణాలను పెంపొందించడం కోసం అన్ని రకాల చర్యలు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిముద్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తూరు లక్ష్మణ్, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముస్తఫా, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి పలు మండలాల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చెయ్యాలి



బోథ్/ డిసెంబర్ 05 (జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చెయ్యాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ ఆడే. గజేందర్ అన్నారు. గురువారం యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కమిటీ జిల్లా నాయకుల విజయంలో ప్రధాన భూమిక పోషించి అండగా నిలిచిన గజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించిన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైనా జిల్లా యువజన కాంగ్రెస్ సభ్యులుయువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి రంగినేని. శాంతన్ రావ్యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల.నాగ్ రాజ్బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం. పోతారెడ్డిసీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వాధించిన కాంగ్రెస్ నాయకులు గజేందర్



బోథ్/ డిసెంబర్ 05 (జర్నలిస్ట్ వార్త): ఆదిలాబాద్ లోని సెంట్రల్ గార్డెన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిప్పల్ కోటి గ్రామానికి చెందిన శ్రీను కుమారుడు శ్రీకాంత్ వివాహానికి హాజరైనా బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ నూతన వదువరులను ఆశీర్వదించారు. వారి వెంట భీమ్ పూర్ మండల కన్వీనర్ అశోక్, మాజీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, యువజన కాంగ్రెస్ బోథ్ అసెంబ్లీ అధ్యక్షులు బద్ధం పోతారెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, ఎక్స్ ఎంపీటీసీ మహేందర్,రమేష్, వెంకటేష్, రమేష్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, గంగన్న , మునిర్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



రాయపర్తి/డిసెంబర్0 5(జర్నలిస్ట్ వార్త):
మండలంలోని ఊకల్ గ్రామంలో రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటమ్మ ఇటీవల గుండె పోటు తో మరణించగా గురువారం వారి దశ దిన కర్మ లో మాజీ ఎంపీపీ జొనుగు ఎనిమి రెడ్డి, జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్ లు పాల్గొని చిత్రపటానికి నివాళ్లు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్,సంకినేని ఎల్ల స్వామి, చందు రాము, పోలేపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా కళ్యాణ్



రాయపర్తి/డిసెంబర్05(జర్నలిస్ట్ వార్త):
మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మెర కళ్యాణ్ గౌడ్ ను గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరాజేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కళ్యాణ్ గౌడ్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,యూత్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్,రాయపర్తి టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్,ముద్రబోయిన వెంకన్న,కుంట రాజు,పీరని ప్రవీణ్,శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన

## రాష్ట్ర అటవీ,దేవదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**- వరంగల్ తూర్పు నియోజకవర్గంలో**
**అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**
**ఎంజీఎంలో ఓపి రోగుల కోసం కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లు ప్రారంభం**









వరంగల్ బ్యూరో, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా 5వ, రోజు రాష్ట్ర అటవీ, దేవదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. జిడబ్ల్యూఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 1.35 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఎంజీఎంలో ఓపి రోగుల కోసం ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడేలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మేయర్, కలెక్టర్ల, కమిషనర్, డిఎఫ్ఓ లతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవసాయ, వ్యాపార, విద్య రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామని చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లకు క్యాంటీన్లో నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి మాట్లాడారు.

జిల్లావ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి పథక కార్యకలాపాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చెన్నారావుపేట మండల మహిళ సమాఖ్యకు, పట్టణంలో ఖిలా వరంగల్ తెలుగు తల్లి టిఎల్ఎఫ్లకు మంత్రి కొండ సురేఖ, మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి ట్రోఫీ బహుకరించి వారిని సన్మానించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 42వ, డివిజన్లో స్మార్ట్ సిటీ పథకం క్రింద 28 లక్షల 78 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రంగశాయిపేట ఆర్టీవో జంక్షన్, 27వ, డివిజన్లో 46 లక్షల 48 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన వెంకట్రామ జంక్షన్ ప్రారంభించారు. బల్దియా సాధారణ నిధులతో 19వ, డివిజన్లో 30 లక్షల రూపాయల వ్యయంతో వివేకనంద కాలనీలో నిర్మించే సీసీ రోడ్లు, మురుగు కాలువలు,18వ, డివిజన్లో ప్రతాప్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్లు మురుగు కాలువలు, అబ్బని కుంట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఉత్తర తెలంగాణకు గుండెకాయలా ఉన్న ఎంజీఎం ఆసుపత్రికి ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల నుండి వివిధ ఆరోగ్య సమస్యల చికిత్స కొరకు ప్రజలు వస్తుంటారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంజీఎంను సందర్శించి, రోగులకు మెరుగైన సేవలు అందించుటకు మరింత బలోపేతానికి పలు సూచనలు చేశారని తెలిపారు. ఎంజీఎంలో ఓపి రోగుల సౌకర్యార్థం నవీకరించిన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను ప్రారంభించుకోవడం వల్ల రోగులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు. ఓపి కౌంటర్ వద్దే రోగికి సంబంధించిన చికిత్స కొరకు ఏ డాక్టర్ వద్దకు, ఏ గదికి వెళ్లాలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా తెలియజేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఓపి విభాగంలో సుమారు 3000 మంది వైద్య సేవలు పొందుతారని, రోగుల సౌకర్యార్థం నాలుగు కౌంటర్ల నుండి 10 కి పెంచామన్నారు. రోగులు గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు. రిపీట్ ఓపి కోసం ఓపి షెడ్లో ప్రత్యేక గదిని అందుబాటులోకి తేవడంతో పాటు రోగుల, సహాయకులు సేద తీర్చేలా ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను దశలవారీగా మరింత అభివృద్ధి చేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ముఖ్యంగా డయాలసిస్, హృద్యోగ, పీడియాట్రిక్ విభాగాలను ప్రభుత్వ, సిఎస్ఆర్, తదితర నిధుల ద్వారా మరింత బలోపేతం చేసి, ఎలాంటి పేషేంట్స్ కి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, వస్కుల బాబు, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఎంజీఎం పర్యవేక్షకులు శశి కుమార్, ఆర్ ఎంఓలు మురళి శ్రీనివాస్, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పంబారట్టు

- **కిటకిటలాడిన (రిజర్వాయర్) పెద్ద చెరువు**
- **అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన పర్వతగిరి**
- **ప్రధాన కూడళ్లలో అయ్యప్ప స్వామి ఊరేగింపు**
- **ఊరేగింపులో భక్తిని చాటుకున్న మహిళలు**
- **స్వామివారి కృపకు పాత్రులైన విగ్రహ దాతలు**







పర్వతగిరి, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల కేంద్రలో గురువారం అయ్యప్పస్వామి ఆలయ మండల పూజ మహోత్సవం, పంబారట్టు ఉత్సవం వైభవోపేతంగా సాగింది. గురుస్వామి వేద మంత్రోచ్చారణల నడుమ వేలాది మంది దీక్ష పట్టిన స్వాములతో (రిజర్వాయర్) పెద్ద చెరువు కిటకిటలాడింది. ఆ ప్రాంతమంతా అయ్యప్ప శరణుఘోషతో మార్మోగింది. కేరళలోని పంపానది తరహాలో ఇక్కడ నియమనిష్టలతో అయ్యప్పకు జలక్రీడలు నిర్వహించడం జరిగింది. పర్వతగిరి అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో కార్యక్రమం ఆద్యంతం కనులపండువగా కొనసాగింది. అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అయ్యప్పను అలంకరించిన ఊరేగింపు వాహనంపై ప్రతిష్ఠించారు. రామాలయం నుంచి వేలాది మంది దీక్షాపరులు, భక్తుల ఆధ్వర్యంలో స్వామి ఊరేగింపు ప్రారంభించారు. ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు అల్లూరి సెంటర్, అంబేద్కర్ సెంటర్ మీదుగా పెద్ద చెరువు కట్టవద్దకు సాగింది. దీక్షాపరులు భజనలు, బాణాలు, కత్తులు చేతబూని డప్పుచప్పుళ్ల, మంగళవాయిద్యాల మధ్య 5 గంటల పాటు ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో ఎదురొచ్చి, కొబ్బరికాయలు కొట్టి భక్తిభావాన్ని చాటుకున్నారు. అనంతరం చెరువు వద్ద జలక్రీడలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి తేనె, పండ్లు, జీడిపప్పు, చెక్కర, పెరుగు, పాలు, క్షీరం, కొబ్బరినీరు, విభూది, పసుపు, గంధం, వివిధ రకాల పుష్పాభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలతో స్వామి వారిని అలంకరించారు. జల క్రీడలు పూర్తయిన తర్వాత పంబా సద్ది(మహా అన్నదానం)ని చెరువు దగ్గర పెద్దమ్మ గుడి ఆవరణలో దీక్షాపరులు, భక్తులు వేలాది మంది సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వినాయక విగ్రహ దాత వర్దినేని సాయి కృష్ణ, లక్ష్మీదేవి విగ్రహా దాత బొల్లోజు రవీంద్ర చారి, జమున, అయ్యప్ప స్వామి విగ్రహా దాత బొల్లోజు రవీంద్ర చారి, కొత్త రవితేజ విగ్రహాలను అందించి, స్వామివారి కృపకు పాత్రులైనారు.

# మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఆకస్మిక తనిఖీ

**- ప్రజలు సహకరించాలని కోరిన సిఐ రమేష్**



**మామునూరు, డిసెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త):** మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీఏ జంక్షన్, లెనిన్ నగర్ లో గురువారం మామునూరు పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా వాహనాలు, దుకాణాల తనిఖీ చేపట్టినట్లు మామునూరు సీఐ ఓ. రమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాపారస్తులు, ప్రజలతో వివిధ రకాల సంభాషణలు జరిపారు. రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను పోలీసులు తనిఖీ చేయగా, మూడు దుకాణాల్లో నిషేధిత పొగాకు దొరికిందన్నారు. దీంతో ఆయా దుకాణదారులపై కేసులు నమోదు చేయబడ్డాయని సిఐ తెలిపారు. లెనిన్ నగర్లోని ప్రతి ఇంటిని తనిఖీ చేసి, అనుమానిత వ్యక్తులు లేదా అత్యవసర పరిస్థితులు గమనిస్తే, వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ తనిఖీలో ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలను కాపాడటమేనని తెలిపారు. మామునూరు పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి ఇటువంటి తనిఖీలు నిరంతరం జరుగుతూనే ఉంటాయని వివరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పే క్రమంలో అందరూ ప్రోత్సాహంగా ఉండాలని సీఐ రమేష్ కోరారు. పోలీసులు ఏం చేస్తున్నారో ప్రజలకు తెలియజేయడం, పోలీసుల పనితీరుపై ప్రజలకు విశ్వాసం కల్పించడం, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహాయ, సహకారాలు ఉండాలని కోరారు.

# మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమే ధ్యేయం

## - డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ హేమలత

బోథ్/ డిసెంబర్ 05( జర్నలిస్ట్ వార్త): ప్రతీ మహిళాను కోటీశ్వర్లుగా మార్చాలనేదే రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ యొక్క ముఖ్య ఉదేశ్యమని డిఆర్డిఏ, ఐకెపి సంస్థాగత నిర్మాణ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ టి. హేమలత అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 1 నుంచి ఈ నెల 9 వరకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా బోథ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా 42 గ్రామ సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వం పేద, నిరుపేద మహిళలను ఆర్థికంగా అభివృద్ధి కోసం చేపట్టిన పథకాలు గూర్చి గ్రామాల్లోని మహిళా సంఘాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమాలు అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పేద నిరుపేద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కోసం అమలు చేస్తున్న పథకాలు, మైక్రో ఎంటర్ప్రైజ్, మిల్క్, అనిమల్ పౌల్ట్రీ, మదర్ యూనిట్, మీసేవ, మహిళా క్యాంటీన్, మిల్క్ పార్లర్, మ్యారేజ్ ఈవెంట్, మొబైల్ క్యాంటీన్, స్టిచ్చింగ్ సెంటర్స్, ఫుడ్ ప్రాసెసింగ్, అద్దె బస్సులు, సోలార్ సెట్లు, వడ్డీ లేని రుణాలు, రుణబీమా, ప్రమాద బీమా, అమ్మ ఆదర్శ పాఠశాల తదితర పథకాలపై గ్రామ సంఘాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై సీసీలు, వివోఏలు, ఏపీఎంలు మహిళలకు అవగాహన కల్పించారు. మండలంలోని సోనాల పట్నాపూర్, బోథ్ కనుగుట్ట కౌటా పార్డి, కే చింతలపూడి, దన్నూర్, బాబేరా నీగినీ, కంటేగం, పిప్పల్దారి తదితర గ్రామాలలో గ్రామ సంఘాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీ గ్రామ సంఘంలో జెండాపై మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సంఘం కట్టుబాట్లు, గ్రామ సంఘం సమావేశాల పనితీరు, బ్యాంక్ నుంచి తీసుకుంటున్నా రుణాలు, సక్రమంగా చెల్లించి మరింత అప్పు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు.

### సంఘంలో ఉన్న ప్రతి మహిళా రుణబీమాలు పొందాలి
### డీపీఎం ఐబి హేమలత



స్వయం సహాయక సంఘంలో చేరిన ప్రతి మహిళలకు ప్రభుత్వమే రెండు రకాలు బీమా చేస్తుందని తెలిపారు. ఒకటి రుణబీమా మరొకటి ప్రమాద బీమా అన్నారు. ఈ భీమాలను ప్రభుత్వమే మహిళల పేరిట ప్రీమియం చెల్లించి, బీమా చేస్తుందని చెప్పారు. ఇది కేవలం సంఘంలో ఉన్న మహిళలకు మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ప్రతి మహిళ బ్యాంకు నుంచి 2 లక్షల లోపు వరకు రుణాలు తీసుకొని సహజ మరణం పొందితే ఆ మహిళ యొక్క పేరుపై బ్యాంకులో ఇంత అప్పు ఉంటే అంత అప్పుని రుణబీమా పథకం కింద ప్రభుత్వం బ్యాంకు బాకీ చెల్లిస్తుందని తెలిపారు. ప్రమాద బీమాలో సంఘంలో ఉన్న మహిళలు రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ షాక్, పాముకాటు, పిడుగుపాటు ఏదైనా ప్రమాదవశాత్తు మరణం పొందితే, ప్రభుత్వం ఆ మహిళా వారసులకు 10 లక్షల రూపాయల భీమా చెల్లిస్తుందని డిపిఎం ఐబీ హేమలత పేర్కొన్నారు. సంఘంలో చేరడానికి 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి మహిళ అర్హతగా గుర్తించారని తెలిపారు. సంఘంలో బయట ఉన్న మహిళలందరూ ఈ నెల 31 వరకు సంఘంలో చేరితే వారికీ ఈ భీమ వర్తిస్తుందని అన్నారు. సంఘంలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే బాధ్యత పేదరిక నిర్మల సంస్థ తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్క గ్రామ సంఘాల సమావేశంలో డిపిఎం ఐబి డిపిఎం పి హేమలత ఏపీఎం మాధవ్ సీసీలు సంజీవ్ ఎం గంగాధర్ బి గంగాధర్ శకుంతల సుభద్ర లక్ష్మయ్య పోసాని విజయలక్ష్మి గ్రామ సంఘాల వివోఏలు కార్యాలయ సిబ్బంది గ్రామ సంఘాల కార్యనిర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.